# అద్దం

ఇంట్లోని అద్దంలో చూసుకున్నా—
హోటల్ వాష్‌బేసిన్ పైన వేలాడే అద్దంలో చూసుకున్నా.
సినిమాహాల్లో మెట్లు దిగుతూ నిలువెత్తు అద్దంలో చూసుకున్నా.
అద్దం ఒకటే!
అర్ధమూ ఒకటే!
అదే ప్రతిరూపం "అందంగా కనిపించడం!"
"రూపం ఎలావున్నా ప్రతిరూపాన్ని అందంగా ప్రతిబింబింపచేయటం అద్దానికి పుట్టుకతో అబ్బిన విద్య కాబోలు!"

* * *

హైదరాబాద్‌లో హెడ్ ఆఫీసుకి బదిలీ చేస్తున్నట్టు ఆరోజు ఆర్డర్సు వచ్చాయి.

చాలా ఆనందంగా ఉంది నాకు.

ఒకటి కాదు. రెండు కాదు. దాదాపు పది సంవత్సరాల తర్వాత. హైదరాబాద్‌కి బదిలీ అయి వెళ్తున్నాను. చాలా రిలీఫ్ ఫీలవుతున్నాను ఈ రాబోయే మార్పుతో. ఉద్యోగంలో చేరిన కొత్తలో ట్రైనింగ్ కోసం సరిగ్గా ఆర్నెల్లు ఉన్నాను హెడ్ ఆఫీసులో.

ఆ పెద్ద బ్యాంకింగ్ హాల్లో పనిచెయ్యటం నిజంగా ఓ అనుభవమే. అదృష్టంగా కూడా అనిపించేది నాకు.

ప్రత్యేకంగా చెప్పుకోవాలంటే అందమైన ఆడవాళ్ళమధ్య పనిచేయటం గుర్తుంచుకోదగ్గ తియ్యటి అనుభూతి

తనకి యింకా గుర్తు.

సేవింగ్స్ కౌంటరులోనే ముగ్గురు వుండేవారు. లత. హేమ. రేచల్.

కరెంట్ అక్కౌంట్స్‌లో సరేసరి— ఒక్కసారి చూస్తే. చూపు తిప్పుకోనివ్వని అందం—శోభ.

అందరూ "కరెంట్" అనే వారు— శోభని.

దాదాపుగా అందరి గుండెల్ని పిండిచేసే అందం-శోభ

ఆమె అందానికి మరింత శోభ తెచ్చేది ఆమె అలంకరణ.

అందర్నీ దాదాపుగా పిచ్చెక్కించేది. శోభ అందం. డ్రాఫ్ట్స్ సెక్షన్ లో విరజియా. అవర్ణలుకూడా ఎవరికీ తీసిపోరు

మాలతివల్ల రిసెప్షన్ కౌంటరుకే ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది.

వాళ్ళందరూ— దేవకన్యల్లా.

పారిజాతం పువ్వుల్లా.

ఉరికే లేడి పిల్లల్లా.

పొంగే పాలలా అనిపించేవారు నాకు.

మళ్ళీ ఆ అందాలతో కలిసి పనిచేసే అవకాశం దొరకబోతున్నందుకు హాపీగా వుంది నాకు.

* * *

తొమ్మిదవుతోంది.

అద్దంలో చూసుకున్నా— మళ్ళీ.

భోజనం ముగించాక అద్దంలో చూసుకోవడం అప్పటికి అది నాలుగోసారి.

మరోసారి 'క్రెనాట్'వరి చేసుకున్నాను.

మళ్ళీ తల దువ్వుకున్నాను.

తృప్తిగా ఉంది— కళ్ళకి.



తాడిమళ్ళ రామకృష్ణ

సీటుగా ఉంది— మనసుకి.

బ్యాంక్‌కి చేరుకొని, జాయినింగ్ రిపోర్టిచ్చి, చీఫ్ మ్యానేజరు గదిలోంచి బయటపడ్డాను— బ్యాంకింగ్ హాల్లోకి.

హాల్లో ఏ మార్పూ కనిపించలేదు.

అదే అందమైన డెకోలమ్ ఫర్నిచర్—

అదే మొజాయిక్ ఫ్లోర్‌లోని చల్లదనం

మార్పు వచ్చిందల్లా కౌంటర్స్ లోపలే!

నాకు తెలిసిన అందాలు ఆ స్థానాల్లో లేరు. ఎంక్వయిరీ చెయ్యగా, అందరూ వున్నారు- వేర్వేరు సెక్షన్లలో— విసిరేసినట్టు. అన్ని సెక్షన్లూ చుట్టపెట్టాను.

అందరినీ చూడగలిగాను. శోభ, లత, హైమ, మాలతి నా ఆశ్చర్యానికి అంతు లేదు.

మార్పు.... మార్పు....

మార్పు....

అందరిలోనూ మార్పు.

ఎవరిలోనూ ఆదివరకటి ఆకర్షణ లేదు.

అంతకు ముందున్న అందమూ లేదు.

విపరీతమైన మార్పు!

మార్పు యింత దారుణంగా వుంటుందా?

నా మెదడు మొద్దుబారిపోయింది షాక్ తిన్నట్టు.

ఈ మార్పుని నా మనసు అంగీకరించలేకపోతోంది. తిరగబడుతోంది కూడా!

సాయంత్రంవరకూ ఆలోచనల్లోనే గడిచింది. ఆఫీసులోంచి బయటపడ్డాను— ఆబిడ్స్ రోడ్డులోకి.

రోడ్డంతా జనం — ప్రవాహంలా.

కార్లూ, ఆటోలు, బస్సులూ, సైకిళ్ళూ— గోలగా ఉంది రోడ్డు మీద- నా మనసులా.

ఎలా నడుస్తున్నానో నాకే తెలియదు.

"ఓరేయ్! రాజా"

ఎవరిదో పిలుపు వినిపించింది. ఆలోచనలకి బ్రేక్ వేసి, వెనక్కి తిరిగాను.

సూరి!

సూరి పండు!

నవ్వుతూ వచ్చి భుజం మీద చెయ్యి వేశాడు.

"నువ్వా!" ఆశ్చర్యంగా అన్నాను.

"నేనేరా! నిన్ను చూసి ఓ పట్టాన గుర్తుపట్టలేదనుకో. పిలవటానికి తటపటాయించాను కూడా. భలే మారిపోయావులే.

పదేళ్ళయిపోయిందనుకుంటాను నిన్ను చూసి-"

"అవును!" వాణ్ని చూసిన ఆశ్చర్యం నుంచి ఇంకా తేరుకోలేదు నేను.

"అందుకే అంత మార్పు! అప్పుడే ముసలికళ లొచ్చేస్తున్నాయ్ మొహంలో"



## లేడీ

డాలీ : డాడీ! మమ్మీ రాముణ్ణి ఏకపత్నీ వ్రతుడంటుంది గదా! మరి సీత గురించే అయితే మాత్రం ఇంకొక లేడీ వెంట ఎందుకు పోయాడు? ('లేడి'ని 'లేడీ'గా అర్థం చేసుకున్న డాలీ సందేహం.)

—చక్రవర్తి

నాకు మతి పోయినట్టయింది— వాడి కామెంట్‌కి.

అదేమిటి? నేను మారిపోయానా?

నాలో ముసలి కళ లొచ్చాయా?

అంత మార్పు వచ్చిందా?

నో! ఐ కాంట్ బిలీవ్ ఇట్!


# మీకు తెలుసా...

మేము స్వర్ణ సంస్థవారు అంటే మా వద్ద అత్యాకర్షణీయమైన వడ్డీ గడించే మూడు గొప్ప ప్రణాళికలు గలవు

ప్రణాళిక 1

ప్రణాళిక ! కవకరార డిపాజిట్ ప్రణాళిక ప్రకారం సాలకు 18% వడ్డీ మీరు కోరినట్లయితే ప్రతి నెల చెల్లించగలబడుతుంది

వడ్డీ దర

సంవత్సరం 17% 2 సంవత్సరాలు 18% 3 - 19%

ప్రణాళిక 2

సురక్షితవర్ధన క్యాష్ సర్టిఫికేట్ ప్రణాళిక కేవలం **48** నెలలందే మీ డబ్బును ద్విగుణీకృతం చేస్తుంది.

ప్రణాళిక 3

మూడు సంవత్సరాల క్యాష్ సర్టిఫికేట్లు కాల వ్యవధి పూర్తయిన తర్వాత 66.5% మొత్తాన్ని మీరు వెనుకకు పొందడానికి తద్రతవివ్వగలవు కాగా కాల వ్యవధి పూర్తికాక మునుపే డబ్బు తీసుకోవడానికి సౌలభ్యం గలదు



స్వర్ణ

ఫైనాన్స్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్

బ్లూమూన్ థియేటర్ కాంప్లెక్స్,

66, ఎమ్. జి. రోడ్డు, బెంగళూరు-560 001

ఫోను : 579620

హైదరాబాదు : దెక్కన్ టవర్ 291 మినార్ల అపార్ట్‌మెంట్సు

ఓ.జి.హెచ్. ఎపిర్ బాగ్ 500 001 ఫోన : 38586

విజయవాడ : 28/28/12 ఎన్ 3 ఎ.వి గర్ల్స్ హై స్కూల్

నాగేశ్వరరావు పంతులు రోడ్డు గాంధీనగర్-2

కర్నూలు : 82-1-26 మైన్ రోడు 533001 ఫోన : 3237

కాకినాడ : 40/30 పార్కు రోడు ఎదురు గాంధీనగర్ 1427

ఇతర బ్రాంచిలు, కలకత్తా, కొచ్చిన్,

మద్రాసు, మదురై, న్యూ ఢిల్లీ, పాండిచేరి,

కోయంబత్తూరు త్రివేండ్రం.

రాఘ్వాల్®
(చర్మవ్యాధులకు)
తామర, గజ్జి, దురదలు, తొడలయందు ఒరుపులు, అరికాళ్ళ, అరిచేతులు, ఒరుపులు పాదాలపగుళ్లు మాన్పును

సీతాంజన్®
(పెయిన్ బామ్)
రొంప, జలుబు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, వాతనొప్పులు, బెణుకునొప్పులను తగ్గించును


అన్నిచోట్లయందు లభించును
తయారు:- శ్రీరామ ఆయుర్వేద నిలయం (Regd)
కత్తిపూడి-533455, తూ॥గో॥ జిల్లా (ఆం.ప్ర)
స్టాకిస్టు :
సౌత్ యిండియన్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, వార్ఫు రోడ్డు, విజయవాడ-1





మీరు నిత్యంప్రేమించే సువాసన
లావణ్యా
బ్యూటీ టాల్కమ్ పౌడర్
SUVARNA
HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501



జెట్
గీజరు

శశి ఎలక్ట్రానిక్స్



లేడీ టీచర్లు కావలెను

ప్రకాశం జిల్లాలోని గ్రామాలలో గల మా కాన్వెంట్సునందు పని చేయుటకు 10th to డిగ్రీ అర్హత కలవారు కావలెను. దరఖాస్తు ఫారాలకై 50 పైసల స్టాంపులు పంపవలసినది.

నేతాజీ కాన్వెంట్స్ ఆఫీస్,
శింగరాయకొండ-523101 ప్రకాశంజిల్లా



పవిత్ర రుద్రాక్ష

Shree Jagjamb'a Bhawan
(A. J ) SONEPAT-131001.


కొద్దిసేపు మాట్లాడి సూరి వెళ్ళిపోయాడు.

త్వరత్వరగా ఇల్లు చేరుకొని, అద్దం ముందు నిలబడ్డాను.

అద్దంలోని నా ప్రతిబింబంలోకి నాలోకి నేను, చూసుకొన్నాను.

నిజమే!

నాలోనూ మార్పులే.

వాడన్నట్టు కళ్ళు లోతుకుపోయే వున్నాయ్.

వాటిచుట్టూ నల్లని చారలుకూడా పుట్టుకొచ్చాయ్.

చూపుల్లో అదివరకటి స్పార్క్ లేదు.

మొహంమీద నునుపు ఇగిరిపోయింది.

చర్మం ముదిరిపోయి. ముడతలు కూడా కనిపిస్తున్నాయ్. చెయ్యి గడ్డంకిందికి పోనిచ్చాను.

వదులుగా చర్మం జారి వుంది. వికృతంగా అనిపించింది— ఆ ఫీలింగ్

"ఏమిటి, గంగడోలులా!" సూరిబాబు కామెంట్ చురుక్కున తగిలింది.

మార్పు!

నాలోనూ. నేను ఊహించని మార్పు!

కానీ ఈ నిజాలన్నీ ఈ అద్దం ఇన్నాళ్ళూ ఎందుకు దాచినట్టు!

నా చేతిలోంచి అద్దం జారి క్రిందపడి, పగిలిపోయింది.

రాధ పరుగుతో వచ్చింది.

"అయ్యో! అద్దం పగలకొట్టారా!"

"కొత్త అద్దం కొందాంలే! ఈ అద్దానికి వయసు మళ్ళింది పదేళ్ళయింది కదా కొని" అన్నాను నవ్వుతూ! రాధ తెల్లబోయి చూసింది నావైపు.


జెర్మ్ కట్టర్


తామర, గజ్జి మరియు ఎగ్జిమాలకు